ఈనాడు

మంగళవారం జులై 28, 2020

# 31న 'శ్రీరామచంద్ర'లో వెబినార్

**వడపళని, న్యూస్‌టుడే:** 'శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్' (ఎస్ఆర్ఐహెచ్ఈఆర్)లో 31వ తేదీన వెబినార్ జరుగుతుందని నిర్వాహకులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠ్య ప్రణాళిక సుసంపన్నం(కరికులం ఎన్‌రిచ్‌మెంట్) అనే అంశం మీద జరిగే వెబినార్లో యూజీసీ వైస్ ఛైర్మన్ డాక్టర్ భూషణ్ పట్వర్ధన్, ఎన్ఐఆర్ఎఫ్ మెంబర్ సెక్రటరీ డాక్టర్ అనిల్ కుమార్, ఎన్ఏఏసీ అడ్వైజర్ డాక్టర్ కె.రామ, ఉపకులపతి, ఆచార్యులు పీవీ విజయరాఘవన్, డీన్ రీసెర్చ్ డాక్టర్ ఎస్పీ త్యాగరాజన్ తదితరులు పాల్గొంటున్నారు. విద్యార్థులు https:///bit.ly/3hsJV27లో పేర్లు నమోదు చేసుకోవాలి. లేదా 'ఎస్ఆర్ఐహెచ్ఈఆర్' ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తిలకించవచ్చున్నారు.